A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 163 శుక్రవారం 12 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

# జగన్‌కు హ్యాండ్ ఇచ్చిన ముద్రగడ..!!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 11:
ముద్రగడ పద్మనాభంకు జగన్ రెడ్డి హ్యాండిచ్చారు. ఆయనకు లేదా అయన కొడుక్కి పెద్దాపురం లేదా కాకినాడ టిక్కెట్ అని ప్రచారంలో పెట్టారు. ఇది నిజమేననుకుని ముద్రగడ కూడా రెడీ అయిపోయారు.తీరా జాబితాల మీద జాబితాలు కసరత్తులు చేస్తున్నారు కానీ.. ముద్రగడకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి పిలుపు రావడం లేదు. అసలు తన పేరు పరిశీలనలో లేదని తేలడంతో ఆయన వెంటనే తన మార్క్ బ్లాక్ మెయిల్ రాజకీయం ప్రారంభించారు.ఇటీవల పవన్ కల్యాణ్ కాపు పెద్దలు తనపై ఎన్ని ఆరోపణలు చేసినా లైట్ తీసుకుంటానని .. వైసీపీలో అవమానాలకు గురై ఎప్పుడు వచ్చినా తాను ఆదరిస్తానని ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ మాత్రం సందిస్తే చాలని అనుకుంటున్నారేమో కానీ జనసేనతో టచ్ లోకి వెళ్లిపోయారు. జనసేన నేతలు బొలిశెట్టి, తాతాజీ, కాపు జేఏసీ నేతలు బుధవారం కలిశారు. మర్యాదపూర్వకంగా ముద్రగడను కలిశామని చెప్పుకొచ్చారు. గురువారం ఉదయం ముద్రగడ ఇంటికి టీడీపీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ కూడా వెళ్లారు. కాపులంతా ఐక్యంగా ఉండాలనే ప్రతిపాదనతోనే చర్చలు జరిపారు. ముద్రగడ తన కొడుకు లేదా కోడలికి టిక్కెట్ కోరుతున్నారు. వైసీపీ లో మొదట టిక్కెట్ మాత్రమే కాదు ఖర్చులకు కూడా డబ్బులిస్తామని ఆఫర్ ఇచ్చారు. కానీ తర్వాత మాట్లాడటం మానేసారు. వైసీపీపై ఆశతో ఒకటో తేదీన తన ఇంట్లో అనుచరుల్ని పిలిచి విందు ఇచ్చారు. కానీ వైసీపీ లో క్లారిటీ రాకపోవడంతో ఏమీ చెప్పలేకపోయారు. ఇక జగన్ పట్టించుకోరనో.. లేకపోతే త్వరగా తేల్చాలనో కానీ%ా% జనసేన, టీడీపీ నేతలను ఇంటికి పిలిపించుకుంటున్నారు.

# జగన్ సర్కార్‌కు ఈసీ భారీ షాక్..!




ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 11:
ఏపీలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ వైసీపీ ప్రభుత్వానికి భారీ షాకిచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీలో అధికారులు అధికార పార్టీ మాట విని అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణకు వచ్చిన ఈసీ..విజయవాడలో నిర్వహించిన సమీక్షలో అక్షింతలు వేసింది. తటస్థంగా ఉంటారా లేదా అని ప్రశ్నించింది. దీంతో కలెక్టర్లు, ఎస్పీలు ఇరుకునపడ్డారు. దీనికి కొనసాగింపుగా ఇవాళ ఈసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది.
రాష్ట్రంలో ఎన్నికల విధులకు వైసీపీ ప్రభుత్వం సచివాలయాల సిబ్బందిని బీఎల్వోలు, ఇతర అధికారులుగా నియమిస్తోంది. గతంలో టీచర్లు నిర్వహించిన ఈ విధుల్ని వారికి దూరం చేసింది. టీచర్లకు బోధనేతర విధులు అప్పగించరాదని తీసుకున్న నిర్ణయంలో భాగంగా వీరికి ఎన్నికల విధుల నుంచి తప్పించింది. దీంతో గతంలో వద్దన్నా విధులు అప్పగించి ఇప్పుడు హఠాత్తుగా తమకు నష్టం జరుగుతుందన్న భయంతో తమను ఎన్నికల విధుల నుంచి తప్పించడమేంటని వారు ఆగ్రహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్ని సచివాలయాల సిబ్బంది సాయంతోనే నిర్వహించేలా వైసీపీ ప్రభుత్వం పావులు కదుపుతోంది. కానీ విజయవాడలో నిర్వహించిన తాజా సమీక్షలో సచివాలయాల సిబ్బంది ఎన్నికల విధులకు సరిపోరనే అంచనాకు వచ్చిన ఈసీ టీచర్లను సైతం ఎన్నికల విధులకు అనుమతిస్తూ ఇవాళ నిర్ణయం తీసుకుంది. దీంతో వైసీపీ ప్రభుత్వం కోరుకోని టీచర్లు ఇప్పుడు ఎన్నికల విధులు నిర్వహించబోతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగులు అనుకూలంగా ఉండాలని ఏ ప్రభుత్వమైనా కోరుకుంటుంది. కానీ ఇప్పుడు ఈసీ నిర్ణయంతో పరిస్థితి మొత్తం మారిపోయింది.

# బీజేపీకి జయసుధ బై..

## కిషన్ రెడ్డికి పంపిన రాజీనామా లేఖ

ప్రముఖ తెలుగు సినీ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీకి గుడ్‌బై చెప్పారు. లోక్ సభ ఎన్నికలకు ముందు కమలం పార్టీకి వరుసగా షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ టిక్కెట్ ఆశించి భంగపడిన విక్రమ్ గౌడ్ రాజీనామా చేశారు. తాజాగా జయసుధ కూడా అదే దారిలో నడిచారు. ఈ మేరకు ఆమె తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపించారు. జయసుధ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. జయసుధ గత అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని భావించారు. కానీ ఆ పార్టీ మేకల సారంగపాణికి టిక్కెట్‌ను కేటాయించింది.



# చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా ఉండేందుకే జగనన్న తోడు కార్యక్రమం -సీఎం జగన్.

**-ఒక్కొక్కరికి రూ.10 వేలు, అంతకు పైన రూ.13 వేల వరకు వడ్డీ లేని రుణాలు.**

**-5.81లక్షల మందికి రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్.. పీఎం స్వనిధి ద్వారా ఇచ్చిన రుణాలు రూ.10,220 కోట్లు.**

**-ఇప్పటివరకు జగనన్న తోడు ద్వారా రూ.3,373 కోట్లు రుణాలు అందించాం.. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇది సాధ్యమైంది.**

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జనవరి 11:
నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు వారి కాళ్ల మీద వారు నిలదొక్కుకొనేలా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న తోడు పథకం దేశానికే దిక్సూచిగా నిలిచింది అని సీఎం జగన్ పేర్కొన్నారు. 'జగనన్న తోడు' 8వ విడత నిధులు రూ.431.58 కోట్లను సీఎం జగన్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.
ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తున్నామని, రుణాలను సకాలంలో చెల్లించినవారికి ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నామని తెలిపారు. ఇతరులపై




ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.



# టిడిపికి షాక్...

## వైసీపీలోకి టిడిపి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జనవరి 11:
వైయస్ఆర్సీపీలోకి తిరువూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, ఆయన సతీమణి సుధారాణి సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, ఆయన సతీమణి సుధారాణి.1994, 1999 లో రెండు సార్లు తిరువూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన స్వామిదాస్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి పై చేయి సైకిల్ పార్టీ దేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 11:
రాజకీయాల్లో ఎప్పుడూ అంకెలే పైచేయి సాధిస్తాయి. అది ఓట్ల రూపంలో కావచ్చు. మరేదైనా సరే. అంకెలతోనే అధికారం కానీ, పదవులు కాని వస్తాయి. అందులో ఎలాంటి సందేహమూ ఎవరికీ అవసరం లేదు.పాలిటిక్స్ లో అంకెకు ఉన్న లంకె అంతా ఇంతా కాదు. ఇది కాస్తో.. కూస్తో రాజకీయం తెలిసిన వారికి ఎవరికైనా తెలుస్తుంది. కానీ అన్నీ తెలిసిన వైఎస్ జగన్ ఇలా ఎందుకు చేస్తున్నారన్నది పార్టీలో జరుగుతున్న చర్చ. అయితే మిగిలిన రాజకీయ నేతలు వేరు. జగన్ వేరు. జగన్ అంకెలను నమ్మరు. పంఖానే నమ్ముకుంటారు. అంటే ఫ్యాన్ గుర్తు ఉంటే చాలు అధికారం తనదేనని, పదవులు మనకేనన్న ధీమా ఆయనలో ప్రతి నిమిషమూ కనిపిస్తుంది. అన్ని తెలిసినా...ఏ రాజకీయ నేత అయినా ముందుచూపుతో నిర్ణయాలు తీసుకుంటారు. కానీ జగన్ మాత్రం నిర్ణయాలు మనకు మొండిగానే కనిపిస్తాయి. భవిష్యత్ లో ఇలా జరుగుతుందని తెలిసీ భయపడరు. మనస్తత్వం అదే కాదు. అందుకే ఇప్పుడు మూడు రాజ్యసభ స్థానాలను కైవసం చేసుకునే విష?యంలోనూ జగన్ అదే తరహాలో వ్యవహరిస్తున్నారు. మరొక నేత అయితే రాజ్యసభ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ అభ్యర్థులను ఖరారు చేయరు. ఆ ధైర్యంకూడా చేయరు. ఎందుకంటే ఎమ్మెల్యేలు ఓట్లు వేయాల్సి ఉంటుంది కాబట్టి వారిని దూరం చేసుకుంటే రాజ్యసభ పదవి పోతుందన్న ఆందోళన అందరికీ ఉంటుంది. కానీ జగన్ మాత్రం వెరీ వెరీ స్పెషల్. ఇవేమీ పట్టించుకోవడం లేదు.మూడు ఖాళీలు...ఆంధ్రప్రదేశ్ లో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీలవుతున్నాయి. సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల పదవీకాలం పూర్తవుతుంది. ఇందులో రెండు స్థానాలు ఇతర పార్టీలకు చెందినవి. సీఎం రమేష్ టీడీపీ నుంచి రాజ్యసభకు ఎంపికై బీజేపీలో చేరారు. కనకమేడల రవీంద్ర కుమార్ టీడీపీ నుంచి ఎన్నికయ్యారు. ఈ రెండు స్థానాలతో పాటు మరొకసారి మూడు స్థానాలను తాను సాధించుకునేంత బలం శాసనసభలో జగన్ కు ఉంది. 151 సభ్యులు బలం ఉన్న వైసీపికి మూడు స్థానాలను కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఈజీ టాస్క్. అయితే మామూలుగా ఉంటే. కానీ జగన్ గత కొద్ది రోజులుగా పార్టీ ఇన్‌ఛార్జులను మార్చేస్తున్నారు. ఇప్పటికే రెండు జాబితాలను జగన్ విడుదల చేశారు. తొలి జాబితాలో 11, రెండో జాబితాలో 27 స్థానాల్లో మార్పులు చేర్పులు చేపట్టారు.క్రాస్ ఓటింగ్ జరగదా?అందులో చాలా మంది సహజంగానే అసంతృప్తిగా ఉంటారు. కాపు రామచంద్రారెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు అయితే ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే వైసీపీకి దెబ్బతగిలింది. నలుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో ఒక్క ఎమ్మెల్సీ సీటును వైసీపీ చేజార్చుకోవాల్సి వచ్చింది. పంచుమర్తి అనూరాధ ఎమ్మెల్సీగా గెలిచారు. దీంతో నలుగురి పై సస్పెన్షన్ వేటు వేయాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు రాజ్యసభ స్థానం దక్కాలంటే 44 ఓట్లు అవసరం. ఆ సంఖ్యాబలం లేకపోయినా జగన్ పై అసంతృప్తి, అసహనంతో ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ కు పాల్పడే




అవకాశముందన్న అంచనాలు ఉన్నాయి. అందుకే టీడీపీ కూడా ఒక్క స్థానంలో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో మరోసారి ఏపీలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ భయం అధికార పార్టీలో ఉంది. అయినా సరే జగన్ మాత్రం తన జాబితాను విడుదల చేస్తూనే ఉన్నారు. తగ్గడం లేదు. తన వారిపై ఆయనకున్న నమ్మకం కావచ్చు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది

# చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా ఉండేందుకే జగనన్న తోడు కార్యక్రమం -సీఎం జగన్.

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ 3,95,000 మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేలు, అంతకుపైన రూ. 417.94 కోట్ల వడ్డీ లేని కొత్త రుణాలు అందిస్తున్నామని చెప్పారు. మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ఈ రెండూ కలిపి మొత్తంరూ.431.58 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.చివరి ఏడు విడతల్లో జగనన్న తోడు కార్యక్రమంతో పాటు 8వ విడతను పరిగణలోకి తీసుకుంటే ఇప్పటి వరకు 16,73,580 చిరువ్యాపారులకు వడ్డీ చెల్లించామని సంతోషం వ్యక్తం చేశారు. "ఈ స్కీమ్ ద్వారా లబ్ధిపొందిన వివరాలు గమనిస్తే..73,070 మంది చిరువ్యాపారులు ఇప్పటికే నాలుగుసార్లు డబ్బులు తీసుకొని చెల్లించారు. 5.10 లక్షల మంది మూడుసార్లు డబ్బులు తీసుకొని చెల్లించారు. మరో 3,98,226 మంది చిరువ్యాపారులు రెండుసార్లు రుణాలు పొందారు. ఈ కార్యక్రమం ద్వారా చిరువ్యాపారులు, హస్తకళాకారులు, పుట్‌ఫాత్ అమ్మకాలు చేసేవారు, వీధి వ్యాపారులు, రోడ్డు పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించుకునే వారు, ఆటోలు, సైకిళ్లపై అమ్ముకునే వారు..ఇలా వివిధ వృత్తుల కళాకారులు బతకడమే కాకుండా మరి కొంత మందికి ఉపాధి చూపుతున్నారు. మొదటి ఏడాది ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ.10 రుణం ఇప్పించడమే కాకుండా ప్రతి ఏటా రూ.1000 పెంచుతూ..దాన్ని రూ.13000లకు పెంచాం" అని తెలిపారు.

అంతేకాకుండా ఇందులో 87.13 శాతం అక్కచెల్లెమ్మలు లబ్ధి పొందారని, మహిళా సాధికారతలో మరో విప్లవమని చెప్పారు. "16.73 లక్షల మందిలో 79.14 శాతం మంది నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలే ఉన్నారు. ఇది కూడా సాధికారతలో మరో విప్లవం అని చెప్పవచ్చు. దేశానికే ఈ కార్యక్రమం దిక్సూచిగా నిలిచింది. దేశం మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ఎంతో పుస్ చేసి రుణాలు ఇప్పించే కార్యక్రమంలో భాగంగా కేంద్రంలో 58.63 లక్షల మందికి పీఎం స్వనిధి పేరుతో ఇస్తే..మన రాష్ట్రంలోనే 16.74 లక్షల మంది ఉన్నారు. రూ.10,220 కోట్లు కేంద్రం ఇస్తే..మన రాష్ట్రంలో రూ.3,337 కోట్లు ఇచ్చాం" అని సీఎం పేర్కొన్నారు.

మిగతా రాష్ట్రాలు ఎందుకు చేయలేకపోయాయో ప్రజలు ఆలోచించాలని సీఎం అన్నారు. అన్ని రాష్ట్రాలు కలిపి కేంద్రం ఇచ్చే 7 శాతం రుణాలు ఇస్తుంటే..మన ఒక్క రాష్ట్రమే 88 కోట్లు వడ్డీ రూపంలో చెల్లించామని తెలిపారు. ఇదంతా మన వద్ద ఉన్న సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతోనే ఇదంతా సాధ్యమైందని ఉద్ఘాటించారు. పారదర్శకంగా రుణాలు ఇప్పించగలుగుతున్నామని, అదేవిధంగా వాళ్లు రుణాలు చెల్లించేలా ఈ వ్యవస్థ ఉపయోగపడిందని, రుణాల రికవరీ 90 శాతం పైగానే ఉందని తెలిపారు. పొదుపు సంఘాలు మన ప్రభుత్వం రాకముందు 18 శాతం రుణాలు అవుట్ స్టాండింగ్‌లో ఉండేవని, ఇప్పుడు మైనస్ 3 శాతం ఉందని, ఎంత పారదర్శకత ఉంది అని చెప్పడానికి ఇదే నిదర్శనమని, ఇవన్నీ గొప్ప అడుగులని అన్నారు.

# ఆళ్లగడ్డ అసెంబ్లీ సీటు నాకే.

## -మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
ఆళ్లగడ్డ అసెంబ్లీ సీటు తనకేనని, గెలిచి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రకటించారు. గురువారం నంద్యాల జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ సీటు తనకేనని చంద్రబాబు నాయుడు చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు. నంద్యాల టికెట్ ఎవ్వరికిచ్చినా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పార్టీ గెలుపు కోసం పని చేస్తామని ఆమె స్పష్టం చేశారు. నంద్యాలలో భూమా బ్రహ్మంను కాదని ఎన్ఎండి ఫరూక్ కు ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చారు కదా.. మీ వర్గం ఫరూక్ గెలుపు కోసం పని చేస్తుందా అని విలేకర్లు అడుగగా పై విదంగా స్పందించారు. తన సోదరుడు భూమా బ్రహ్మానందరెడ్డి నాలుగున్నర సంవత్సరాలు పార్టీ కోసం ప్రతిపక్షంలో ఉండి కష్టపడ్డాడు. ఆశ ఉంటుంది కదా అతనే పోటీ చేయాలని, కానీ చంద్రబాబు నాయుడు, లోకేష్ ల ఆదేశాల మేరకు పని చేస్తామని, ఈ సారి ఎలాగైనా చంద్రబాబును సీఎం గా చేయాలన్నదే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి పని చేస్తామన్నారు.



ఈ నెల 9న ఆళ్లగడ్డలో జరిగిన రా టిడిపి పిలుస్తుంది రా కదిలి రా బహిరంగ సభకు దాదాపు 70 వేల మంది వచ్చారని, సభ విజయవంతం కావడానికి కృషి చేసిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏళ్లలో ఇంత జనం రావడం ఇదే తొలిసారి అని అన్నారు. జిల్లాలో వైకాపా ఎమ్మెల్యేలు వారి సంపాదనకే సమయం కేటాయిస్తున్నారు. కానీ ప్రజాపాలనకు కాదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్తారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్, కృపాకర్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ అభివృద్ధి చేసి చూపిన

# దమ్మున్న ప్రభుత్వం వైసిపి.




## - శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రాఫిక్స్ జిమ్మిక్కులనునమ్ముకున్న ప్రభుత్వం కాదని, అభివృద్ధి పనులు చేసి చూపించే దమ్మున్న ప్రభుత్వమని, అలాగే ప్రచారాలు, ఆర్భాటాలు హంగులు లేని ప్రభుత్వం అని నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల వన్ టౌన్ నుండి షాలిమార్ మసీదు వరకు 26 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్ లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ సా తో కలిసి ప్రారంభించారు. తాము అధికారం లో వచ్చిన తర్వాత నంద్యాల ఓల్డ్ టౌన్ రూపురేఖలను మార్చామని, ప్రత్యేకంగా దృష్టి సారించి అన్ని వార్డులలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరించి నిర్లక్ష్యానికి గురి చేశారని తెలిపారు. వై ఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఓల్డ్ టౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపెడుతున్నామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపెడుతున్నదని, కేవలం గ్రాఫిక్స్, జిమిక్కులపై ఆధారపడిన ప్రభుత్వం కాదన్నారు. తాము చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు అభివృద్ధి జరగడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వారు ఒక్కసారి నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతానికి వచ్చి తాము చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించాలని, నిజానిజాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. ధనికుల మాటేలే నిజమని ప్రతి పక్ష టీడీపీ నాయకులు నమ్ముతున్నారని, వారికి పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచిన ప్రభుత్వం ఏదో పేదలనడిగితే తెలుస్తుందన్నారు. ఓల్డ్ టౌన్ లో దాదాపు రెండు కోట్ల రూపాయలతో సెంట్రల్ రోడ్డును నిర్మించామని, త్వరలో మరో 40 లక్షల రూపాయల పనులకు టెండర్లు ఓపెన్ కావడం జరుగుతుందని తెలిపారు. ఓల్డ్ టౌన్ ప్రాంతంలోని అన్ని వార్డులలో అంతర్గత రోడ్లను నిర్మించామని, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ప్రతిపక్షాలు వాట్స్ యాప్, సోషల్ మీడియా ను వదిలేసి వాస్తవాలను చూస్తే అర్థమవుతుంది అన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలంటే పేదవాడల్లో తిరగాలి వారి కష్టాలు కన్నీళ్లు తెలుసుకోవాలని, ఆ కన్నీళ్లు తుడిచిన వారు ఎవరో గ్రహించాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో నేడు గర్వంగా అభివృద్ధి జరిగిందని తెలియజేస్తున్నామని, నంద్యాలను మోడల్ టౌన్ గా మారుస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. నంద్యాల పట్టణంలో మెడికల్ కళాశాల, ఐటిఐ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ ఆసుపత్రి అదనపు బ్లాక్ ల నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఇంత అభివృద్ధి చేపట్టడానికి నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి నంద్యాల నియోజకవర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న 3నెలల్లో నంద్యాల పట్టణంలోని వార్డుల వారీగా తాము ఎంత మేర అభివృద్ధి చేశామో తెలియజేస్తామన్నారు. నంద్యాలను ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్ ల సమిష్టి సహకారంతో మరింత అభివృద్ధి చేపడుతామన్నారు. తాను అధికారంలో ఉన్న ఈ 5సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా తనకున్న అనుభవంతో భవిష్యత్తులో నంద్యాలకు రెట్టింపు నిధులను తీసుకువచ్చి నంద్యాల రూపురేఖలను మార్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, కౌన్సిలర్స్ సాదిక్ భాష ,కలం భాష ,ఆరిఫ్ నాయక్, తబ్రీజ్, కోఆప్షన్ సభ్యులు సలాం ముల్లా, పడగండ్ల సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ మునయ్య, నాగరాజు, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# యువత చైతన్యదీప్తిగా సాగాలి !

గురువారం 11-1-2024
చాలామంది యువతలో ఆత్మస్థయిర్యం ఉండడం లేదు. ఉద్యోగం రాలేదనో..ప్రేమించిన అమ్మాయి కాదన్నదనో..చదవుకు డబ్బులు లేవనో..ఇలా ఆత్మన్యూనతతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చిన్నిచిన్న కారణాలతో పెద్దదైన జీవితాన్ని కోల్పోతున్నారు. ఈ ప్రపంచం విశాలమైనది. చిన్నచిన్న విషయాలకు కుంగిపోతే పెద్ద లక్ష్యాలను సాధించలేం. అలాంటి వారు వివేకానందను స్ఫూర్తిగా తీసుకో వాలి. చిన్న వయసులోనే ఎన్నో విజయాలు సాధించిన ఉదాత్తమూర్తి స్వామి వివేకానంద. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు ఆయన. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయం. నిర్వీర్యమై, నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టా డుతున్న యువత మేల్కోవాలి. భారత దేశంలోఎందరో మహానుభావులు అప్పుడప్పుడూ తళుక్కున మెరిసి జాతిని మేల్కొలిపారు. సమాజాన్ని రుజువర్తనలో పెట్టే ప్రయత్నాలు చేశారు. ఆ తరవాత వారి అడుగు జాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లిన వారూ ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో స్వామి వివేకానందుడు అగ్రగణ్యుడు అని చెప్పక తప్పదు. వివేకానందుడు హిందూసమాజ పునరుజ్జీవ నానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన బోధనలు ఇప్పుడు ప్రపంచ మానవాళి అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. నిరాశలో కూరుకుపోయిన నేటియువత మేల్కో వాలి. జాతిని జాగృతం చేసే బాధ్యతను తీసుకోవాల్సి ఉంది. వివేకానందుడు ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. విచ్ఛిన్న కర శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో దేశాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఇప్పుడే ఉంది. తమకోసం..తమవారి కోసం ..ఈ దేశంకోసం వారు నడుం బిగించాల్సి ఉంటుంది. దేశాన్ని రక్షించుకో వాల్సిన అవసరం మేరకు అడుగులు వేయాలి. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. జాతిని జాగృతం చేసి దేశ ఐక్యతకు నడుంబిగిస్తేనే ..నవశకం ఆరంభం కాగలదని గుర్తించాలి. మహాత్ముల జీవితాలను చదవి ఉత్తేజితం కావాలి. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.. అంటాడు స్వామి వివేకానంద.. ఆయన మాటలన్నీ ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచేవే. భారతదేశాన్ని చదవాలంటే వివేకానందుణ్ని చదివితే చాలు. రామకృష్ణ పరమహంస వద్ద నాలుగేళ్ల శుశ్రూషలో నరేంద్రుడు నేర్చుకున్న ఆదర్శాలే తరవాత అతడిని మహనీయుడిగా తీర్చిదిద్దాయి. సంపద సృష్టికర్తలైన శ్రామికులే ఈ దేశ ఆశాకిరణాలని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారు. 18, 19 శతాబ్దాల్లో స్తబ్ధమైన భారతీయ సమాజాన్ని మేల్కొల్పడానికి రాజారామ్ మోహన్‌రాయ్, కేశవచంద్రసేన్, దయానంద సరస్వతి సారథ్యంలో కొనసాగిన సంస్కరణోద్యమాన్ని వివేకానందుడు గొప్ప ముందడుగు వేయించాడు. అనేక ప్రాచీన చింతనా ధోరణు లను స్ఫూర్తిగా తీసుకొని స్పష్టమైన దృక్పథంతో కార్యాచరణతో జ్ఞాన విప్లవాన్ని వివేకానందుడు ఆరంభించాడు. వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం, సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవా త్మక భావాలు ఇప్పటికీ అనుసరణీయంగా ఉన్నాయి. మృత ప్రాయంగా ఉన్న వ్యవస్థకు కొత్త ఊపిరిపోసి, కొత్త నెత్తురు ఎక్కించిన పునరుజ్జీవన, జాతీయోద్యమ, విప్లవోద్యమ కేంద్ర స్థానమైన బెంగాల్ మాగాణంలో ఉద్భవించిన మేధావి వివేకానందుడు. మనిషిలో నిగూఢమై ఉన్న పరిపూర్ణ త్వాన్ని వ్యక్తం చేయించేది విద్య అని వివేకానందుడు నిర్వచించాడు. జీవితాన్ని నిర్మించడమూ, సద్గుణ సంపన్నులైన మనుషులను రూపొందించడమూ విద్య ఆశయాలుగా ఆయన పేర్కొన్నాడు. విద్యలో సమాన అవకాశాలను కల్పించిన ప్రాచీన నలంద, తక్షశిల, విక్రమశిల, వల్లభి విద్యలయాల సుసంపన్న సంప్రదాయాన్ని పునఃప్రతిష్టింప చేయాలని, ప్రభుత్వము, పౌరసమాజం విద్యను అందించడమే ప్రథమ
కర్తవ్యంగా చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేశాడు. ఆ నాటి సమాజంలో వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ ప్రాసంగికతను కలిగివున్నాయి. సోదరప్రేమ గురించి ప్రసంగాలు మాని, ఆ ప్రేమను కార్యరూపంలో ప్రదర్శించండని పిలుపును ఇవ్వడమే కాదు.... ఆచరించి చూపాడు. వివేకానందుడు ప్రవచించిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమే. దరిద్ర నారాయణసేవే పరమధర్మమని వివేకానందుడు అంటారు. మానవాళికి చైతన్య దీప్తిగా స్వామి వివేకానంద విశ్వవిఖ్యాతి పొందినాడు. కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగాలపై ఆయన చేసిన రచనలు ఆత్మశక్తిని వెలికితీసే ఆయుధాలు. గాంధీలాంటి అహింసా మూర్తులకూ, సుభాష్ చంద్రబోస్, అరవింద్ ఘోష్, జతిన్‌దాస్ లాంటి అతివాదులకూ వివేకానందుడు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి బాటలో మనమెందుకు నడవకూడదన్న ఆలోచన చేయాలి. ప్రాచీన కాలపు గ్రీసులో సోక్రటీసు గొప్ప గురువు. ప్లేటో గొప్ప శిష్యుడు. గురువంటే రామకృష్ణుడు. శిష్యుడంటే వివేకానందుడు అలా ఉద్భవించారు. ప్రజలు విద్యకు, విజ్ఞానానికి దూరంగా మూఢవిశ్వాసాలకు ,దారుణ సాంఘిక దురాచార కబంధహస్తాల్లో నలిగి పోవడం చూడలేక చైతన్యదీప్తి రగిలించాడు.భారతీయ మూలాల నుండి నిజమైన వేదాంత దృక్పథాన్ని రూపొందించి, జాతిమత పరమైన అన్ని రకాల అధిపత్యాలను, రూపుమాపే ప్రజాస్వామిక సిద్ధాంతంగా మార్చాడు. 1893లో చికాగో నగరంలో ప్రపంచ మత సదస్సుకు హాజరై భారతీయ తత్వసారాన్ని అద్భుత రీతిలో తెలియజేసి, ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు.

# సంక్షేమ పథకాల రారాజు జగనన్నను మరోసారి ఆశీర్వదించండి. -ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు నిరుపేదల పాలిట వరమని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, తెలిపారు. మండల పరిధిలోని సంబవరం గ్రామంలో గురువారము గడపగడప మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు అనంతరం దర్గా కాంపౌండ్ వాళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పాలనలో దోచుకడము దాచుకడము తప్ప రాష్ట్ర ప్రజలకు ఎక్కడ కూడా మంచి చేయలేదని జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి నిరుపేద



కుటుంబాలకు అందే దిశగా ఏర్పాటు చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గ మహిళలకు యువతకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ పార్టీ మహిళలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి రాజకీయంగా పురుషులకు సమానంగా మహిళలకు అన్ని రంగాలలో ముందుండాలని మహిళలను ప్రోత్సహిస్తూ యువతకు పరోక్షంగా మూడు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని తెలిపారు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే



ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమంలో జే సి ఎస్ కన్వీనర్ పిపి రాజశేఖర్ రెడ్డి, గోస్పాడు మండల అధ్యక్షుడు ఆర్థర్ సైమన్ ,ఎంపీటీసీ భారతి, సర్పంచ్ ఐజయ్య, గ్రామ వైసిపి నాయకులు శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీను, రాజన్న, జమాలయ్యా, పెద్ద పుల్లయ్య, మరియు రెవిన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు

# కుల మతల మధ్య కుంపటి పెడుతున్న శిల్పాపై జిల్లా ఎస్పీకి టీడీపీ నాయకులు ఫిర్యాదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి11:
తెలుగుదేశం దేశం పార్టీ పట్టణ కార్యదర్శి ఎన్.ఎమ్.డి షాకిర్ ఆధ్వర్యంలో నంద్యాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు పోస్టర్లు పెట్టించిన వైసీపీ పార్టీపై నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి ఎంపీ పోచపై నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డికి డీఎస్పీ మహేశ్వర రెడ్డికి అన్ని పోలీసు స్టేషన్ల నందు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గోవింద్ నాయుడు.మిద్దె హుస్సేనీ.న్యాయవాదులు సాయిరాం ప్రసాద్ రెడ్డి విజయ గౌరీ జనసేన నాయకులు విశ్వనాధ్ మాట్లాడుతూ నంద్యాలలో కులాల మతాల మధ్య కుంపటి పెడుతూ రోజు రోజుకు శిల్పా మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నాడని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన నంద్యాలలో మొన్న ఇండియా పాకిస్థాన్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చల్లారాక ముందే మళ్ళీ వివాదాస్పద ఫ్లెక్సీలు పోస్టర్లు పెట్టించడం వెనుక కుట్ర కోణం దాగుందని,
మత రాజకీయాలు నంద్యాలలో చెల్లవని కొండ సుంకేసులకు వెళ్లి చేసుకోవాలని హితవుపలికారు ఇంకో సారి ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే శిల్పా ఇంటిని సైతం ముట్టడికైనా సిద్ధమేనని హెచ్చరించారు. తన ప్రత్యర్థి ముస్లిం మైనారిటీకి చెందిన వాడు కాబట్టి ఇలాంటి సంస్కృతిని శిల్పా మోహన్ రెడ్డి శిల్పా రవి ఆజ్యం పోస్తున్నారని ఫరూక్ హుందా రాజకీయం ముందు ఇవన్నీ చెల్లని చీటీలని ఎద్దేవా చేశారు.
ఓటమి భయంతో చిల్లర రాజకీయాలు చేయడం ఇకనైనా మానుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగార్జున జైనాబ్ బీ తాటి కొండ బుగ్గ రాముడు పిడతల సుధాకర్.దూదేకుల దస్తగిరి. మామిడి నాగరాజు.రవి గోవింద్ నాయుడు.బోయ రామకృష్ణ ఉప్పరి సురేష్ ఉప్పరి సుబ్రహ్మణ్యం.కామిని మల్లికార్జున కొమ్ము హరి. తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న తోడు 8వ విడత నిధులు జమ.

**-జగనన్న తోడు పథకం ద్వారా ఋణాలు పొంది సకాలంలో వడ్డీ చెల్లించిన 14,142 మంది లబ్ధిదారులకు రూ.14.96 కోట్ల వడ్డీని రీయింబర్స్మెంట్ ద్వారా లబ్ధిదారులకు జమ.**

**-ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 11:
జగనన్న తోడు పథకం కింద జిల్లాలో మొత్తం 14,763 మంది లబ్ధిదారులకు రూ.31.55 లక్షల రుణాల పంపిణీ, 14,142 మంది లబ్ధిదారులకు రూ.14.96 కోట్ల వడ్డీని రీయింబర్స్మెంట్ ద్వారా లబ్ధిదారులకు జమ చేశామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. 8వ విడత జగనన్న తోడు పథకం కింద పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000 అంతకు పైగా రుణాలు.. 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ.417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడత చెల్లించాల్సిన 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్మెంట్తో కలిపి మొత్తం రూ.431.58 కోట్లను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.
కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న తోడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హాబీబుల్లా, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ జగనన్న తోడు పథకం కింద 8వ విడత ద్వారా జిల్లా వ్యాప్తంగా 14,763 మంది లబ్ధిదారులకు రూ.31.55 లక్షల రుణాల పంపిణీ చేశామన్నారు. అలాగే రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన 14,142 మంది లబ్ధిదారులకు రూ.14.96 కోట్ల వడ్డీని రీయింబర్స్మెంట్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. ప్రభుత్వం అందిస్తోన్న జగనన్న తోడు ఆర్థిక సహాయాన్ని చిరు వ్యాపారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. వడ్డీలు, చక్ర వడ్డీలు కట్టలేక అవస్థలు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతులు వృత్తుల వారి ఉపాధికి జగనన్న తోడు ఆసరాగా ఉంటుందన్నారు.
ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారుల కష్టాలు తీర్చేందుకు జగనన్న తోడు పథకం క్రింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ రియంబర్స్మెంట్ కింద 14,142 మంది లబ్ధిదారులకు రూ.14.96 కోట్ల వడ్డీని జమ చేశామన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 1712 మంది లబ్ధిదారులకు రు.3.56 లక్షలు, బనగానపల్లిలో 1939 మందికి రు.3.88 లక్షలు, డోన్ లో 2539 మందికి రు.5.61 లక్షలు, నందికొట్కూర్ లో 3014 మందికి రు.6.90 లక్షలు, నంద్యాలలో 2576 మందికి రు.5.02 లక్షలు, పాణ్యంలో 844 మందికి రు.1.58 లక్షలు, శ్రీశైలంలో 2139 మందికి రు.4.97 లక్షలు, వెరసి మొత్తం 14,763మంది లబ్ధిదారులకు రూ.31.55 లక్షల రూపాయలు నేరుగా జమ చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇంకా ఏవరైనా అర్హత ఉండి కూడా పథకం అందకపోతే వారికి కూడా లబ్ధి చేకూరుస్తామన్నారు. జగనన్న తోడు పథకం చిరు వ్యాపారులకు పెట్టుబడితో పాటు జీవనోధికి ఉపయోగపడుతోందన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హాబీబుల్లా మాట్లాడుతూ ఇతరులపై అధార పడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరి సైతం కూడ ఉపాధి కల్పిస్తున్న, చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి జగనన్న తోడు అండగా నిలబడుతుందన్నారు.
అనంతరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు, తదితరులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

## గొస్పాడు లో చీరెలను పంపిణీ చేసిన అభిరుచి మధు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
నంద్యాల నియోజకవర్గం లోని గొస్పాడు లో మహిళలకు నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పంపిణీ చేశారు.గ్రామ మాజీ సర్పంచ్ నక్కా నగేష్ అధ్వర్యంలో అభిరుచి మదు చేతుల మీదుగా 600 మంది మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా కొన్నేళ్లుగా సేవాకార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు.నంద్యాల నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సందర్భంగా దాదాపు 10 వేల మందికి చీరెలు పంపిణీ చేస్తున్నానని అన్నారు. పేదలకు చేసే సేవ సంతృప్తి ఇస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలు ఊహించ నీ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదు గోపాల్,గురు బ్రహ్మ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేస్తాం.

**-సీఎస్ కు నివేదించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 11:
జగనన్న భూహక్కు – భూ రక్ష పథకం కింద మూడవ విడతలో చేపట్టిన రీ సర్వే పనుల ప్రక్రియ ఈనెలాఖరులోపు పూర్తిచేస్తామని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి నివేదించారు.గురువారం విజయవాడ ఏపీ సెక్రటేరియట్ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఎన్నికల సన్నద్ధత, ఆరోగ్యం, వైద్యం %ഒ% కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పీ%ഒ%ఆర్డీ, ఎన్ఆర్ఈజీఎస్ – కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీటి సరఫరా, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, స్త్రీ %ഒ% శిశు సంక్షేమం, అంగన్వాడీల పనితీరు, రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ %ഒ% అసైన్డ్ భూములు, ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో పాటు డిఆర్ఓ పుల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడవ విడతలో 150 గ్రామాలలో చేపట్టిన రీ సర్వే పనుల ప్రక్రియకు సంబంధించి 102 గ్రామాల్లో పూర్తయిందని మిగిలిన 48 గ్రామాలలో ఈనెలాఖరులోపు పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి నివేదించారు. స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ కూడా వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇనాం భూములు, అసైన్డ్ భూములకు సంబంధించి వీఆర్వో, తాసిల్దార్, ఆర్డీఓ లాగిన్ లలో ఉన్న వాటిని పూర్తిస్థాయి విచారణ జరిపి త్వరితగతిన క్లియర్ చేస్తామని జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, డి సి హెచ్ ఎస్ ఝాన్సీ, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అంతులేని ప్రేమ ఎంతవరకైనా మూవీ ప్రీ రిలీజ్ ఫంక్షన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
నంద్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం నందు "అంతులేని ప్రేమ కథ ఎంతవరకైనా" మూవీ ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మూవీ కలెక్షన్ల సునామీని సృష్టించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా మన నంద్యాల వాసి ఈ సినిమాలో నటించిన ఈ సినిమా, ప్రజలందరి ఆదరాభిమానాలను పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంతులేని ప్రేమ కథ ఎంతవరకైనా నిర్మాత గౌసియా సినిమా దర్శకుడు జై సింహ, కో డైరెక్టర్ లక్ష్మీకాంత్ మరియు చైల్డ్ హీరో అప్సర్ ఖాన్, ఈ చిత్ర నటి నటీనటులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ పార్టీ నాయకులపై ఎస్పీకి ఫిర్యాదు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11
నంద్యాల జిల్లా కేంద్ర పరిధి బొమ్మలసత్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు. నంద్యాల జిల్లా కేంద్రాలలో మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఏర్పాటు చేసిన పోస్టర్లను పెట్టించిన వైయస్సార్ సిపి పార్టీ నాయకులపై, నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర రెడ్డి, పార్లమెంటు సభ్యులు పోచం బ్రహ్మానందం రెడ్డి పై నంద్యాల జిల్లా ఎస్పీ రఘురారెడ్డికి ఫిర్యాదు చేసిన తెలుగుదేశం,జనసేన నాయకులు.

# వడ్డే ఓబన్న గారి 217జయంతి ఉత్సవాలు

## - ఘనంగా వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల వడ్డెర సంఘము జిల్లా ముఖ్య నాయకులు రాష్ట్ర నాయకులు సమావేశం జరుపుకొని జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వడ్డెర సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. జిల్లా అధ్యక్షులు చక్రదర్ అధ్యక్షతన జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న జయంతిని రాబోయే సంవత్సరం నుంచి ప్రభుత్వ అధికార లాంచనాలతో జరపాలని నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం తరఫున స్థలం కేటాయించి ఒక కమిటీ హాల్ లో కూడా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని గత 30 సంవత్సరాల నుంచి పోరాడుతున్న వడ్డెర్ల కోరిక ఎస్టి సాధాన ను పార్టీలు, ప్రభుత్వాలను చేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

రాజకీయంగా సామాజికంగా, వడ్డెరలు ఆర్థికంగా ఎదగాలంటే జనాభా ప్రాతిపదికంగా వడ్డెర్లకు ఎమ్మెల్యే మరియు ఎంపీ సీట్లను కేటాయించాలి

వడ్డెర కార్పొరేషన్ కు నిధులు సమకూర్చాలి.

వడ్డెర్లకు ప్రమాద బీమను మరియు పింఛన్ సౌకర్యాన్ని కల్పించాలి.

ఉన్నత విద్యను అభ్యసించడానికి నిధులుకూడా ప్రకటించాలి.

అలాగే వడ్డెర నాయకులందరూ కూడా ఐకమత్యంతో కలిసి వడ్డెర హక్కుల పోరాటం కోసం కలిసి పని చేయాలని నంద్యాల జిల్లా అధ్యక్షులవారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు వడ్డెర్ల మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవళం మురళి, నంద్యాల జిల్లా బిజెపిఅభిరుచి మధుగారు, బిజెపిపట్టణ అధ్యక్షుడు కసెట్టి చంద్ర శేఖర్ కర్నూలు జిల్లా కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వోల్లెపు సుబ్బరాయుడు, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఈగల్ ఐ ఇండియా జనరల్ సెక్రెటరీ వడ్డే గోపాల్, మంజుల సుబ్బరాయుడు, చెల్లా బొట్టు మధు,డీలర్ సుబ్బయ్య , నాగేంద్ర , అవుకు పుల్లయ్య , రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, టీచర్ హరి, వెల్పనూర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలపై ఎస్మా చట్టం ఉపయోగిస్తే భయపడే వాళ్ళు ఇక్కడ ఎవ్వరు లేరు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు నూనపల్లె పార్టీ ఆఫీస్ నందు ఎస్మా చట్టం వద్దు అంగన్వాడీలకు జీతాలు పెంచాలని అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు , సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, కాంగ్రెస్ పార్టీ నుండి చింతలయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు శంకర్, సమాజ్వాద్ పార్టీ జిల్లా కార్యదర్శి పెరుగు శివ కృష్ణ యాదవ్, సిపిఐ (ఎమ్మెల్) రెడ్ స్టార్ జిల్లా నాయకులు గాలి రవిరాజు ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి రాజు నాయుడు, వెల్ఫేర్ పార్టీ జిల్లా నాయకులు అన్సర్, తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, మాట్లాడుతూ డిసెంబర్ 12 నుంచి సమ్మె చేస్తుంటే 24 రోజుల తర్వాత అత్యవసర సర్వీసులుగా గుర్తించి ఎస్మా చట్టాన్ని పెట్టి అంగన్వాడీలను భయపెట్టాలని చూస్తే ఊరుకోమని వారు అన్నారు,



చట్టబద్ధంగా తాము నవంబర్ 11 అందరికీ నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. సమ్మె చేయడం న్యాయపరమైన హక్కు అని పేర్కొన్నారు, దీనిపై ఏస్మ ప్రయోగించి సర్వీస్ నుండి ఎందుకు తొలగించాలని చూస్తుందో చెప్పాలని వారు అన్నారు. బెదిరించడం మానుకొని నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చర్చలకు సిద్ధమని చెప్పిన శోకజ్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండించారు, అంగన్వాడీ కేంద్రాలను తాళాలు పగలగొట్టి బలవంతంగా తెరిపించిందని లబ్ధిదారులు ఎవరు కూడా కేంద్రాలకు రావడంలేదని పేర్కొన్నారు. వారెవరు అంగన్వాడీల పై ఫిర్యాదు చేయలేదని తెలిపారు పిచ్చుకపై బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించడం మానుకొని నోటీసులు ఉపసంహరించుకోవాలని చర్చలు జరిపి, అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. అంగన్వాడీల ఉద్యమం ఆకలి ఉద్యమం అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆకలి విలువ తెలియదన్నారు.ఇలాంటి నీరో చక్రవర్తి పరిపాలనలో మరింత ఐక్యతతో అన్ని ప్రజాసంఘాలు అన్ని రాజకీయ పార్టీలు పట్టుదలగా ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శులు డి లక్ష్మణ్ , నాయకులు జైలాన్ ,సభ్యులు హరి డేవిడ్ సాయి యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతోషంగా ఉంటేనే అసలైన సంక్రాంతి

## : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు -జనం కోసం కష్టించే నాయకుడు నంబూరు శంకరరావు : నంబూరు వసంతకుమారి

## - అమరావతిలో సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు నిర్వహణ






అమరావతి
ప్రజలు కష్టాలు లేకుండా సంతోషంగా ఉండటమే అసలైన సంక్రాంతి అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, వారి సతీమణి నంబూరు శంకరరావు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆటపాటలు, భోగి మంటలు వేసి ప్రజల మధ్యలో పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు తీర్చేందుకు సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా సంక్రాంతి జరుపుకుంటున్నారన్నారు. సంక్రాంతి సందర్భంగా మొదటిసారి నియోజకవర్గంలో సంబరాలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది ఇంతకంటే ఘనంగా సంబరాలు నిర్వహిస్తామన్నారు. నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ.. సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అభినందనలు తెలిపారు. ప్రతి క్షణం ప్రజాక్షేమం కోసం పరితపించే నంబూరు శంకరరావు ప్రజల సంతోషం కోసం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆ రాముడికి రావణాసురుడు, కృష్ణుడికి కంసుడు లాంటి శత్రువులు ఉన్నారేమో కాని.. ప్రజల కోసం పరితపించే శంకరరావు కి మాత్రం శత్రువులు లేరన్నారు. ప్రతి ఒక్కరి సంతోషం కోసం కష్టపడుతున్న శంకరరావు పై ప్రజల అభిమానం కనిపిస్తోందన్నారు. ఇలాంటి నాయకుడ్ని మరోసారి ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. మొదటి బహుమతి కింద అమరావతికి చెందిన లత అనే మహిళ రూ.40 వేలు గెలుచుకున్నారు. రెండో బహుమతి కింద అమరావతికి చెందిన పూజిత రూ.25 వేలు గెలుచుకున్నారు. మూడో బహుమతి కింద లలిత అనే మహిళ రూ.15వేలు గెలుచుకున్నారు. నాలుగో బహుమతి కింద అమరావతికి చెందిన కొండవీటి సత్యశ్రీ రూ.10 వేలు గెలుచుకున్నారు. ఐదో బహుమతి కింద అమరావతికి చెందిన రాజేశ్వరి రూ.5 వేలు గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నంబూరు వసంతకుమారి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఇద్దరు చిన్నారులకు ప్రోత్సాహకంగా రూ.2 వేలు చొప్పున అందజేశారు. సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులను సత్కరించారు.



# అంగరంగ వైభవంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు లో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ కృష్ణమోహన్, మాజీ కౌన్సిలర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు అదేవిధంగా జనవరి 19వ తేదీన జరగబోవు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా సచివాలయ పరిధిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి సంతకాలు చేసి పాలాభిషేకం నిర్వహించారు.

# సంక్రాంతి, మాజీ మంత్రి శిల్పా జన్మదినం సందర్భంగా ముగ్గుల పోటీలు ప్రారంభం





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ మరియు మాజీ మంత్రి శిల్పా మోహన్రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానం డా.వైఎస్సార్ కళ్యాణమండపంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలను శిల్పా సహకార్ మహిళా బ్యాంక్ చైర్పర్సన్ రవిసింగారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో మహిళలు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటుతూ చుక్కలతో వివిధ రంగవల్లులతో అద్భుతంగా ముగ్గులను వేశారు. ముగ్గులు అందరి ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో ఉత్తమంగా వేసిన ముగ్గులను న్యాయనిర్ణేతలు ఎంపిక చేసి వారికి నగదు బహుమతులను నాగిని రవిసింగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మొదటి బహుమతిగా 15వేలు, రెండవ బహుమతిగా 10వేలు, మూడవ బహుమతి 5వేలు, 25 కనో లేషన్ బహుమతులు, అలాగే పాల్గొన్న ప్రతి వారికి ఆకర్షనీయమైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వేసిన సాంప్రదాయ నృత్యాలు అందరిని అలరించారు. ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి సంక్రాంతి విశిష్టత గురించి తెలియజేశారు. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ మహిళా సభ్యురాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శిల్పా నీచ రాజకీయాల మానుకో హెచ్చరించిన ఎన్.ఎమ్.డి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి11:
శాంతికి మత సామరస్యానికి నిలయంగా రాష్ట్ర చరిత్రలో నిలిచిన ఘనత మన నంద్యాలది ఇటువంటి చోట ఎప్పుడు కూడా మత విద్వేషాలకు తావులేదని శిల్పా నీచ రాజకీయాల మానుకోవాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ... ప్రజల అశాంతిని రగిలించాలని దురుద్దేశంతో బయట నుండి వచ్చిన వలస వాదులు శిల్పా మోహన్ రెడ్డి తన కుమారుడు శిల్పా రవి తమ రాజకీయ లబ్ది కోసం నంద్యాల ప్రజలను బలి చేయాలని చూస్తున్నారని, నంద్యాల ప్రజలు వారి ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కావాలని కుట్ర పూరితంగా మత కలహాలు సృష్టించే విధంగా వైసీపీ ఎంపీ ఎమ్మెల్యే పన్నాగం పన్ని బుధవారం అర్ధరాత్రి నంద్యాల పట్టణంలోని పలు ప్రధాన కూడలల్లో వివాదాస్పదంగా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కట్టి పోస్టర్లు అతికించడం జరిగిందని, అసలు నంద్యాలకు ఈఫ్లెక్సీలు పోస్టర్లు ఎక్కడి నుండి వచ్చాయి, ఎవరి ఆదేశాల మేరకు ఎవరు ఇటువంటి పనులు చేస్తున్నారో పోలీసు శాఖ స్పందించి వెంటనే సమగ్ర విచారణ జరపాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమని హెచ్చరించారు.

# బిర్యానీ హొటళ్లు మరియు బేకరీ లపై ఫుడ్ సేఫ్టీ మరియు లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

నరసరావుపేట
నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డు మరియు అరండల్ పేట లో గల బిర్యానీ హొటళ్లు మరియు బేకరీ లపై ఫుడ్ సేఫ్టీ మరియు లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పట్టణం లోని హొటళ్లు రెస్టారెంట్లు మరియు బేకరీ లలో ఫుడ్ కలర్స్ మరియు టెస్టింగ్ సాల్ట్ వాడుతున్నారని అవి ఆరోగ్యానికి హానికరం అని కాబట్టి వాడొద్దని, వాడిన వారిపై కేసులు రాయటం జరుగుతుందని తెలియజేసారు. లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ కాటాలు వాడే వారు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం స్టాంపింగ్ చేయించుకోవాలని లేని పక్షం లో జరిమానా కట్టాల్సి వస్తుందని తెలియజేసారు. ఈ దాడులలో ఫుడ్ సేఫ్టీ మరియు లీగల్ మెట్రాలజీ అధికారులతో పాటు జిల్లా విజిలెన్సు కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ, మండల విజిలెన్సు కమిటీ సభ్యులు షైక్ షాముల్లా పాల్గొన్నారు.